# గోడమీది పిల్లి

## 1

చారులో ఇంగువపోపు పెడితే, ఇంగువవాసన గుప్పుమన్నట్టు, తొక్కుడు పచ్చడి అని చెప్పబడే మామిడిముక్కల పచ్చడిలో వెల్లుల్లి తిరగమూత పెడితే, ఘాటైన వాసన వచ్చినట్టు, యెండుమిరపకాయలూ పప్పుపట్టుకుని బిడ్డకిదిష్టి తీసి మండే పొయ్యిలో వేస్తే, కోరుపుట్టినట్టు తన సహోదరుడు పండరినాద్ యెవతెనో తెచ్చి దగ్గరుంచుకున్నాడని పొక్కినప్పుడు భార్గవికి యెంచేయాలో పాలు పోలేదు అన్న పండరినాధ్ తనను చాలా గౌరవంగా చూస్తు, గారం చేసి యేదికావాలంటే అదికొనిబెట్టాడు తనిష్టమొచ్చినప్పుడల్లా వెళ్లి, తనక్కవాల్సినవన్నీ కొనిపించుకుని వస్తూవుండేది,

ముందస్తు బెయిల్‌కి పిటీషన్ పెట్టినట్లు, తల్లిదండ్రులెటు మొగ్గుతున్నారోనని చూసింది భార్గవి వాళ్ళిద్దరూ తమపుత్రుడు ఒట్టి దద్దు అనీ, ఆమనిషే సెడ్యూస్ చేసి వాడిదగ్గర చేరిందనీ తేల్చి కొడుకును చూపొచ్చారు యెంతవరకు పాడైపోయినాడో చూడాలి ఆమనిషి అక్కడ కంటబడకపోగా. ఘనమైన మర్యాదలు జరిగినై వంటమనిషిని పిలిపించాడు తమకు పట్టుబట్టలు పెట్టాడు తిరిగిరావటానికి కారూ, సేవజేయటానికి ఒక ఆడ నౌకరు, ఒకమగ నౌకరూ వున్నారు. వంగి వంగి సలాములు చేసే పనివారూ చాలా వైభవం చూశారు,

భార్గవి పని గోడమీది పిల్లి వాటంగా, యెటుదూకితే, నిరపాయకరమూ లాభమూ అనిచూస్తున్నట్టున్నది. మొదట మాతా పితృ భ్యాన్నమః అని తల్లిదండ్రులవేపే మొగ్గింది తన

అన్న దగ్గర చేరిన మనిషిని సిగ్గులేనిమనిషి అన్నది మనిషిని చూడకుండానే, అయ్యో! చూడలేక పోయినాం యేస్నేహితులో మెడలువంచి దండలుమార్పించి నట్టున్నారు మా అన్నకి బొత్తిగా లోకంపోకడ తెలియదు, అయినా మామీదే వున్నది. దాని మొహానింత పారేస్తాడంతే నేను వెళ్లానా! రామేశ్వరం యాత్రా టికెట్‌కొని వెళ్తూ దోవలో దిగి మాఅన్నను చూసిపోదామని వెళ్తే, చీరలమూట యింటికి తెప్పించి, నీకు వచ్చినవన్నీ తీసుకోనే భాగ్గా! మళ్లాయెప్పుడొస్తావో! అన్నాడు నేను తీసుకున్న చీరల బిల్లు అప్పుడేచెల్లించేశాడు దారిలోకి కావాల్సినవదార్థాలు ప్లాస్టిక్ బుట్టలో పెట్టి దోవలోఖర్చులకీ, దైవదర్శనం చేసుకున్నప్పుడు పళ్లెంలో వేసేందుకు చిల్లరా పూసలపర్సునిండా నింపి యిచ్చాడు పెద్దింటి బిడ్డ అయితే కంటబడదా ఆమనిషి విడిచేసిన మనిషికనకనే దాక్కున్నది. కడుపుకూడాట ఖర్మ యెట్లాకంటుందో! యెన్నిగుండెలో! మా అన్న పండరినాథ్ గొప్పహోటల్‌నించి కారియర్ తెప్పించుకుంటాడు ఆమనిషి వండివార్చక్కర్లా అసలు వంటిల్లేలేదు. వంటపాత్రలూ కంటబడలేదు. అన్నది ఐందుగుతో.

## 2

యెవరికన్నా కష్టాలొచ్చాయని కాలచక్రం తిరగటం ఆగుతుందా? కాలచక్రం తిరుగు తుండగా, హరిశ్చంద్రుడూ నలమహారాజూ గడ్డురోజులు వెళ్లదీశారు పండరినాథ్ వద్ద యెవరు చేరినా పండరినాథ్ లాయల్టీమారలేదు తనవారికి బహ్మరథం పడుతూనే వున్నాడు దేవుడు మెచ్చి అతనికి ప్రమోషన్‌యిచ్చాడు మునుపటికంటె యెక్కువహోదాలో పెద్ద దంగ్లాలో వున్నాడు నైతాళికులూ వున్నారు,

పండరినాథ్ వద్ద ఆమనిషికి సంబంధించిన వాళ్లువేరారని గాలి కబురు, కాకికబురు, ఆకాశరామన్న ఉత్తరాలూ అంది భార్గవితల్లి ఇన్స్పెక్షన్కి వెళ్ళి వచ్చింది రైలుపెట్టెలో చెకింగ్ ఆఫీసరులాగా చెక్‌చేసి తిరిగి యింటికి వచ్చింది.

నేవిన్నవన్నీ ఒట్టికబుర్లే భార్గా! దాని అన్న అచ్చాఫీసులో పనిచేస్తున్నాడు తమ్ముడు శానిటరీఇన్స్పెక్టర్ వాళ్ళక్కకి ఆస్తివున్నది వీణవాయిస్తుంది వేణువు వూదుతుంది. అప్పచెల్లెళ్లలో ఆంతతేడా యేమిటో దాని అప్ప రంభే అనుకో రకరకాల హల్యాలు చేసింది పాటలు పాడింది దాని తండ్రి వార్తాపత్రికా యేజెంట్ట దాని వంటి మీదేమి లేవు నౌకర్లతో పాటు పని చేస్తుంది ఇంచుమించు వానపామే వానపాములవల్ల భూమికి లాభం అదివాడి దగ్గర చేరినందువల్ల పోయేదేమీలేదు నోరెత్తదు యెత్తినా పండరినాథ్, ఛడామడానాలుగని, నోరు మూయించేస్తాడు. అని దీర్ఘాలు తీస్తుంటేవిన్నది భార్గవి.

## 3

కన్యాకుమారి, సాగరసంగమం చూడాలని భార్గవీ, తల్లీ, భార్గవి భర్త రంగశాయి, కొడుకు శాయినాథ్ బయలుదేరారు.

తల్లి దండ్రులు మెల్లిగా అన్నవేపేగాక, వాడు తెచ్చుకున్న మనిషివేపుగూడా మొగ్గుతూ ఉండటం భార్గవికనిబెట్టింది

గోడమీదిపిల్లి యెత్తుతక్కువగా వున్నవేపు దూకినట్టు యేయింటో పాలుకింద వుంచి మరిచి పోతారో ఆయింటికిటికీ గుండా లోపలికి పోతున్నట్టు భార్గవి మనస్సు పనిచేసింది.

పండరినాథ్ బంగ్లానిండా చాలామంది ఉన్నారు, ఆఫీసర్లూ, వారిభార్యలూ పిల్లలూ సందడి చేస్తు టే, రంగ శాయిగారికి యెవరు బంధువులో యెవరు పరాయివారో తెలియ లేదు అన్నీ కొత్తమొహాలే వంట అవుతున్నది. భార్గవి హాలులో కుర్చీలో కూచుని వున్నది భర్త రంగశాయి యెదురుగా సోఫాలో బుద్ధిగా కూచుని వున్నాడు పాయంత్రం అయిదయింది,

ఆమనిషి పెద్దటే్రలో కాఫీ కప్పులూ సాసర్లువుంచి తెచ్చి యెదురుగా బల్లమీదుంచింది,

భార్గవి చిన్నవదిన అని రంగశాయి వంక చూస్తూ తీయని గొంతుతో అన్నది. కాఫీ అందుకున్నది రంగశాయీ అందుకున్నాడు,

పిల్లలు వరసపెట్టి పిలవరేం? దూరదూరంగా తిరుగు తారే. అని కాఫీచప్పరిస్తూ వెర్రివానిలాగా అడిగాడు శాయినాథ్

నిలబడి వున్నమనిషి నవ్వుతూ చెప్పింది.

యేమనిపిలిస్తే యేమినేరమౌతుందోనని పిలవరు నా పిల్లలు యెవరు యేమౌతారో తెలియదు వాళ్ళకి మీరేమౌతారో చెప్పండి అలాగేపిలుస్తారు, పండరినాథ్‌గారు నాతో, నీపిల్లల్ని అల్లరిచేయద్దనీ, వచ్చిన వాళ్ళ మీద బడద్దనీ చెప్పి కంట్రోల్ చేయి అన్నారు అందుకని దూరంగా తిరుగుతారు. రమ్మని పిలవండి దగ్గరసావస్తారు.

భార్గవి లేచి ఒకడబ్బా తెచ్చి, పిల్లలకోసం తెచ్చాపెట్టి తినమను అనిడబ్బామూత తీయబోతే, మూత బెట్టుగా వుండి

గభీమని వూడి కిందబడింది డబ్బాబజారి కిందబడింది దొర్లింది అరిశముక్కల తుంపులు నాలుగు వేపులా పడినై.

స్టేషన్లో కూలివాడు మూటగట్టిగా పట్టుకోక కింద పడేస్తే అరిశలువిరిగిముక్కలైనై యేరిడబ్బాలో పోసియియ్య తినమను నేతితో చేశానని చెప్పు అన్నది భార్గవి మళ్లాకూచుని కాఫీపూర్తి చేస్తున్నాది,

అలాగే అన్నది మనిషి.

రాత్రి భోజనాలయక తల్లి విశాలంగా నవ్వుతూ తీయగా మాట్లాడుతుంటే, భార్గవికి యింకా ధైర్యమొచ్చి ఇవ్వాడా మనిషికి జైరుపోస్తే తల్లి సంతోషిస్తుందేగాని యేమనదు దీనికి తోడు ఆమనిషి సందుయిచ్చింది. తమపూరువెళ్తుంటే దోవలో రైలు చెక్కవంగక రైలాగి కూస్తుంటే, కూలీలు లేత తాటాకు దొన్నెలలో లేతతాటిముంజులు ఒలిచిపుంచి అమ్మటానికి వచ్చే వారనీ అవితీయగా వెన్నలాగా. వాటిలో నీరు అమృతంలాగా తీయగా చల్లగా వుండేదనీ, యీనాటి ఐస్క్రీమ్ కన్న అవే బావుండేవని వర్ణిస్తున్నది,

భార్గవి, మాతోరా కన్యాకుమారి చూద్దువుగాని దోవలో నీక్కావాల్సినవి కొనిపెడతాం అన్నాయి, పండరినాధ్ అడివస్తే మీతో తీసికెళ్ళండి, నాచేం లేదు నేవద్దనలేదు అన్నాడు అని సుందరంగా నవ్వింది.

నేనురాను రాగూడదు మీరు ముచ్చటగా మగ్గుర్నికని కనటం ఆపేశారట నేను అదేపనిగా కనేస్తున్నానుట అందుకని

యెబార్షన్ చేయించాడు ఇంకా పదిహేనురోజులన్నా కాలేదు స్రావం కట్టలేదు వంటా మెవస్తుంది ఆవిడకుసాయంగా ఆమె కొడుక్కూ కూతుళ్లూ వస్తారు నువేం చేయక్కర్లేదు మంచం మీద పడుకో నిన్నెవరూ యేమనరు? అన్నారు పండరినాధ్‌గారు. అంటూ కిటికీలోంచి చూస్తే, పెద్దపిల్లి ఒకటి యెటుదూకాలా అని చూస్తూ ప్రహరీగోడమీద కనిపించింది. దాన్ని తరిమేయటాని కెళ్ళిందా మనిషి.

భార్గవి తల్లివంక చూసింది తల్లి కాళ్ళుజాపి కూచుని, కాళ్ల మీద రాచుకుంటున్నాది.

అదిరానంటుంటే యెట్లాతీసికెళ్తాం, అన్నది.

గండుపిల్లి, పిల్లికూనలు దొరకలేదే, వాటి తల్లి వాటి నెక్కడోదాచిందని, కళ్లారుస్తూ, చూస్తున్నట్లున్నదా చూడు.

[[•]]